01ATP31_01ATP31.qxd 21-04-2023 PM 11:11 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 22 ఏప్రిల్ 2023 పేజీలు : 04

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాటలు కోటలు దాటుతాయి.. చేతలు గడప దాటవు

టిడిపి అభివృద్ధిని చూపుతూ సెల్ఫీ బిగి ఛాలెంజ్ చూపుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

- జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యాంకు సాగునీరు అందించే పనులు ఎక్కడ వరకు వచ్చాయి
- మా హయాంలో వేసిన శిలాఫలకం శిలగానే మారింది
- అప్పట్లోనే కాలవ పనులు 30 శాతం పూర్తి చేశాం
- నాలుగు రిజర్వాయర్లంటివి నాలుగడుగుల పని కూడా జరగలేదు
- రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత సెల్ఫీ ఛాలెంజ్

రైతులతో మాజీ మంత్రి పరిటాల సునీత,

మేము చేసిన అభివృద్ధి చూడండి :

రాప్తాడు నియోజవకర్గంలో మేము చేసిన అభివృద్ధి పనులు చాలా ఉన్నాయని అందుకు ప్రత్యక్ష ఉదాహరణ మీకు ఒక సెల్ఫీ ఛాలెంజ్ విసురుతున్నామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం, నసనకోట గ్రామం వద్ద బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల వద్ద నుంచి ఆమె సెల్ఫీ

రామగిరి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప కూడా దాటవని మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శించారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు రిజర్వాయర్‌కు నీరు అందించే ప్రాజెక్టుకు సంబంధించిన కాలవ వద్ద నుంచి ఆమె ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. తెలుగుదేశం పార్టీ హయాంలో 804 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. జీడిపల్లి జలాశయం నుంచి నేరుగా పేరూరు జలాశయానికి నీరు అం దిస్తూ మధ్యలో పుట్టకనుమ, సోమర వాండ్లపల్లి రిజర్వాయర్లను నిర్మాణంచేపట్టాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు భూ సేకరణ నిధులు కూడా కొంత మేర కేటాయించింది. అప్పట్లో 30 శాతం వరకు కాలువ పనులు కూడా జరిగాయి. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టు డిజైన్ పూర్తిగా మార్చారు. మధ్యలో పుట్టకనుమ రిజర్వాయర్ తీసివేసి ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ రిజర్వాయర్లు నిర్మించాలని నిర్ణయించారు. కానీ ఇప్పటి వరకు దానికి సంబంధించిన ఏ ఒక్క పని పూర్తి కాలేదు.

నిలిచిన పనులను చూపుతూ ఛాలెంజ్‌చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

ఇదే అంశం మీద మాజీ మంత్రి పరిటాల సునీత గతంలో కాలువ పనులు నిలిచిన చోట నుంచి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. మీరు నిర్మిస్తామన్న ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు. మరో ఏడాదిలో మీకు అధికారం ముగుస్తుందని ఈ లోపు మీరు ఎంత పని చేయగలుగుతారని ఆమె ప్రశ్నించారు. నిత్యం పరిటాల కుటుంబంపై విమర్శలు చేస్తూ కోటలు దాటేలా మాటలు ఆమట్లాడడం కాదని చేతల్లో పని చూపించాలని పరిటాల సునీత సూచించారు.

ఛాలెంజ్ చేశారు. 2018 ఫిబ్రవరిలో సుమారు 14:50 కోట్లతో ఈ పాఠశాల నిర్మిచామని, ఈ పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. ఇలాంటి సంక్షేమం మీరు నియోజకవర్గంలో ఏమైనా చేశారా అని ఆమె ప్రశ్నించారు. నిత్యం మీఅన్నదమ్ములు దోచుకోవడం తప్ప నియోజకవర్గంలో మీరు చేసింది ఏమీ లేదని ఆమె ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. కనీసం ఉన్న ఈ కాస్త గడువులో అయినా ప్రజలకు కొంతైనా మంచి చేయండని హితవు పలికారు.

డ్వాక్రా సంఘం
సొమ్ము స్వాహా

- వెంగన్నపల్లి గ్రామస్తుల నిధులు స్వాహా
- 4 సంఘాల ఎస్‌సి సబ్‌ప్లాన్ రూ.5లక్షలు మింగేసిన అధికారులు
- నోటీసులతో బయటపడిన వాస్తవాలు
- తాము వడ్డీతో సహా చెల్లించామంటున్న బాధితులు

ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

యాడికి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

మండలంలోని పి.వెంగన్నపల్లి గ్రామం ఎస్‌సి సబ్‌ప్లాన్ కింద తీసుకున్న డ్వాక్రా రుణాలు తిరిగి చెల్లించడంలేదంటూ అధికారులు సంఘం సభ్యులకు నోటీసులు ఇవ్వడంతో వారు ఆశ ్చర్యానికి గురయ్యారు. వివరాలు ఇలా వున్నాయి. వెంగన్నపల్లి గ్రామంలో 2015లో ఎస్‌సి సబ్‌ప్లాన్ కింద డ్వాక్రా సంఘాలకు (మొత్తం 4) రుణాలు మంజూరు చేశారు. సంఘం సభ్యులు ప్రతి నెలా ఆనిమేటరుకు బ్యాంకు కంతుల సొమ్మును అందచేసేవారని తెలిపారు. ఆనిమేటరును ప్రశ్నిస్తే ఆ కంతులు అప్పటి సిసి రమేష్‌కు అందచేశానని చెబుతున్నట్లు సభ్యులు తెలిపారు. బ్యాంకులో డబ్బులు కట్టినట్లు రశీదులు ఇవ్వమని కొరగా రేపు, మాపు అని వాయిదాలు వేశాడని బాధితులు తెలిపారు. అయితే ఆ కంతులు బ్యాంకునకు జమకాలేదనే విషయం తమకు నోటీసులు అందేవరకు తెలియదని సంఘం సభ్యులు లబోదిబోమంటూ యాడికి పోలీసుస్టేషన్‌కు చేరుకుని తమ సమస్యను ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డికి తెలిపారు. దీంతో ఎస్‌ఐ ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్, యానిమేటర్ ఓబుళరెడ్డిని పిలిచి విచారణ జరిపారు. 2015 సంవత్సరంలో ఎస్‌సి సబ్‌ప్లాన్ కింద తీసుకున్న రుణము, వడ్డీ కలుపుకుని ప్రస్తుతం 5 లక్షల 29 వేల రూపాయలను సభ్యులు కట్టాలని, అయితే ఆ సొమ్మును అంతా అప్పటి సిసి, ఆనిమేటర్ కలిసి సంఘంసభ్యులతో కంతులు కట్టించుకున్నట్లు సభ్యులు చెబితేనే తెలిసిందని తెలిపారు. ఆనిమేటర్‌ను అడుగగా సిసికి ఇచ్చానని అంటున్నాడని సిసి రమేష్ చేతివాటం ప్రదర్శించినట్లు తెలుస్తోందని వివరించారు. సిసి రమేష్ బదిలీపై మరో చోటికి వెళ్లడం 2015 నుండి ప్రస్తుతం వరకు ఈ తతంగం అంతా ఎపిఎంలపై ఒత్తిడి లేకపోవడంతో జరిగిపోయింది. ఉన్నతాధికారులు మాత్రం ప్రస్తుతానికి రుణాలు చెల్లించేలా ప్రయత్నం చేయాలని లేకపోతే జీతాలు ఆపుతామని హెచ్చరించడం వల్ల తాము సంఘం సభ్యుల వద్దకు వెళ్లి తెలిపినట్లు ఎపిఎం చంద్రశేఖర్ అన్నారు. అదే సమయంలో నోటీసులు రావడంతో సభ్యులు ఏకంగా పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించారు. ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి ఎపిఎం వివరణ కోరారు. ఆనిమేటర్ వివరణ తీసుకున్నారు. సోమవారం లోపు సమస్య తేలాలని లేని యెడల కేసు నమోదు చేయనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రైతులందరికి అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి , పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో వుండాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ టి.రాజశేఖర్‌రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు (అభ్యుదయ రైతులు) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రనాయక్ గత సమావేశంలో చర్చించినటువంటి అంశాలపై తీసుకున్నటువంటి చర్యల గురించి చదివి వినిపించారు. అనంతరం అజెండా వారిగా వ్యవసాయశాఖ మరియ అనుబంధ శాఖల యొక్క ప్రగతి నివేదికను సభ్యులకు తెలియచేశారు. జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ ఈ సంవత్సరాన్ని ఇంటర్‌నేషనల్ ఇయర్ ఆఫ్‌ది మిల్లెట్‌గా ప్రకటించడం జరిగింది కావునా వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ సలహామండలి సభ్యులు రైతులకు అవగాహన కల్పించి చిరు ధాన్యాల సాగును పెంచాలని కోరారు. మిగిలిన రైతు భరోసా కేంద్రాల్లో యంత్ర సేవా పథకం ద్వారా రైతు మిత్ర గ్రూపులకు ఇతర పరికరాలు ఇవ్వడం జరిగిందన్నారు. మన జిల్లాలో ఇంకా పెండింగ్ వున్నటువంటి రైతు భరోసా కేంద్రాల్లో రైతులు తీసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ 2023 సంబంధించి ప్రతి ఆర్‌బికెలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు మరియు పురుగుమందులు అందుబాటులో వుంచాలన్నారు. కొరత లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయాధికారి, జిల్లా ఉద్యానవన అధికారిని ఆదేశించారు. రైతులకు పంట రుణాలు అందించడానికి బ్యాంకులు, వ్యవసాయశాఖ సిబ్బంది కలిసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది వర్షపాతం తగ్గడానికి అవకాశం వుందని అందువల్ల నీటిని పొదుపుగా వాడుకునే విధంగా ముందస్తుగా పంట ప్రణాళికలు చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ సిబ్బంది కలిసి టూర్ ప్రోగ్రాం వేసుకుని గ్రామస్థాయిలో రైతుల్లో పంటల సాగుపై సలహాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంట నమోదు పక్కాగా నిర్వహించి మద్దతు ధరతో పంట కొనుగోలు, నష్టపోయిన రైతులకు పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర పథకాలు రైతులకు అదేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో అధికశాతం మంది రైతులు ఎండు మిరపను సాగుచేశారు ఇది నల్లతామర పురుగు వల్ల రైతులు అధికంగా నష్టపోవడం జరిగిందన్నారు. అందువల్ల ఉద్యానవనశాఖ సిబ్బంది, శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు, పత్తి, మిరప, మొక్కజొన్న విత్తనాలను అందుబాటులో వుంచాలని తెలియచేశారు. జిల్లాలో పెండింగ్ వున్నటువంటి పంటల బీమా సంబంధించి నగదును రైతు ఖాతాలో జయ అయ్యేవిధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యూరియా, డిఎపి వాడకంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్, జిల్లా వ్యవసాయ మరియు అనుబంధ స్థాయి అధికారులు, డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేసిన ఘనత టీడీపీది

- వైసీపీ పాలనలోనే నగరంలో రూ.600 కోట్లతో అభివృద్ధి పనులు - టిడ్కో ఇళ్ల పేరుతో టీడీపీ డ్రామాలు - ఎమ్మెల్యే అనంత

నగరంలో రూ.25 కోట్ల పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

మహిళా సంఘాలను నిర్వీర్యం చేసి వాటి ఫలితం బ్యాంకుల్లో రుణాలు కూడా లభించకుండా చేసిన చరిత్ర ఒక్క టీడీపీ పాలకులదేనని అనంతపురం అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం నగరంలో రూ.25 కోట్ల ప్రత్యేక నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు లక్ష్మీనగర్‌లో భూమి పూజ నిర్వహించారు. అదే విధంగా నగరంలోని 35వ డివిజన్‌లో మూడు నెలల వ్యవధిలోనే పూర్తి చేసిన కమ్యునిటీ హాల్ భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి తలారి రంగయ్య, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 35వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ కొండ్రెడ్డి రాధ, డివిజన్ కన్వినర్ కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహకారంతో నగరంలో నాలుగేళ్ల పాలనలోనే రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అంతేకాకుండా ఒకే సారి రూ.25 కోట్లు ప్రత్యేక నిధులను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రికి మాత్రమే దక్కుతుందన్నారు. రూ.25 కోట్లు ప్రత్యేక నిధులతో నగరంలోని అన్ని డివిజన్లలో రోడ్లు, బ్రిడ్జిలు, డ్రైనేజీ పనులను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ పాలనలోనే నగరంలో గుత్తి నాలుగు వరుసల రహదారిగా తీర్చి దిద్దడంతోపాటు బళ్లారి బైపాస్ నుంచి పంగల్ రోడ్డు వరకు నగరం మీదుగా ఫోర్‌లైన్ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. గత టీడీపీ పాలకులు మాటలకే పరిమితం అయితే తమ ప్రభుత్వం చేతలలో అభివృద్ధిని చేసి చూపుతోందన్నారు. అంతేకాకుండా సొంతింటి కల సాకారం చేయాలన్న సంకల్పంతో 25వేల మందికి నగర పరిధిలోని పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వడంతోపాటు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. టిడ్కో ఇళ్ల పేరిట టిడిపి నేతలు ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టాలని సూచించారు. పేదలకు మేలు చేస్తుంటే టీడీపీ నేతలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై కుట్రలు చేస్తున్నారని, ఆ కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీపైనే ఉందని మహిళలకు సూచించారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. నగర చరిత్రలోనే ఒకే మారు రూ.25 కోట్ల స్పెషల్ గ్రాంట్స్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో రావడం జరిగిందన్నారు. మహిళా అభివృద్ధితోనే కుటుంబాభివృద్ధి సాధ్యమవుతుందని, మహిళలంతా ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని కుటుంబ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగర కమిషనర్ రమణారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మిలతోపాటు పలువురు వైసీపీ నేతలు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంఘం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్యే

రంజాన్ తోఫా పంపిణీకి చకచకా ఏర్పాట్లు
ముస్లిం మహిళలకు తోఫా అందించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

పంపిణీకి సిద్ధం చేసి సరుకులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే , ముస్లిం మహిళలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం రూరల్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ముస్లిం మరియు దూదుకుల కుటుంబాలకు పంపిణీ చేయనున్న రంజాన్ తోఫాకు సంబంధించి ఏర్పాట్లు జెడ్పిటిసి చంద్ర కూమార్,యూత్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు, మండల కన్వీనర్లు గొవిం దరెడ్డి,పవన్‌కూ మార్,ఎంపిపి భర్త ఈశ్వరయ్య, వైఎస్ ఎంపిపిచియ్యేడు కృష్ణారెడ్డి,నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,కార్యదర్శులు పనులను చకచకా చేపట్టి నిత్యవసర సరుకులను ప్యాకింగ్ చేశారు.ఈ ప్యాకింగ్ పనులను స్వయంగా వెళ్లి త్వరగా పూర్తిచేసి అన్ని మండ లాలకు పంపించాలని సూచించారు. పార్టీ నాయకులు,వలంటర్లీ వ్వారా ముస్లిం,కుటుంబాలకు తోఫా సరుకులు చేరవేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ ప్రక్రియను సాయంకాలంలోగా పూర్తి చేసి ప్యాకింగ్ పూర్తి అయిన సరుకులను కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు మొదటగా పంపించి తరువాత ఆత్మకూరు,రాప్తాడు,రూరల్ మండలానికి పంపిణీ చేయాలని ఎమ్మెల్యే తెలపడంతో ఆదే విధంగా నాయకులు సరుకులను పంపిణీ చేశారు. అనంతరం స్థానికంగా ఉండే ముస్లిం మహిళాలకు రంజాన్ తోఫాను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైఎస్ ఎంపిపిలు, ఎంపిటీసిలు,సర్పంచులు,స్టోరు డీలర్లు,మండల నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు గోనుగుంట్ల రంజాన్ శుభాకాంక్షలు

ధర్మవరం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ముస్లింలకు మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అల్లా దయతో ముస్లిం సోదరులు సకల సంతోషాలతో గడపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ఆ దేవుని కృపకు పాత్రులు కావాలని ఆయన అల్లాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు వంట గ్యాస్ వర్తించదా..?

కట్టెల పొయ్యిపై వండుతున్న దృశ్యం

బొమ్మనహాళ్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండల పరిధిలో జిల్లా పరిషత్ హై స్కూల్ 11, ప్రైమరీ పాఠశాలలు 39 50 పాఠశా లలు ఉన్నా ఈ పాఠశాల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు కట్టెల పొయ్యిపైనే తయా రుచేసి వంటఏజెన్సీలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వంట ఏజెన్సీలకు గ్యాస్ సిలెండర్ అందించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా అది కాగితానికే పరిమితమై అమలు కావడం లేదని, గ్యాస్ సిలెండర్ గ్రామాలకు సకాలంలో అందడం లేదని వంట గ్యాస్ ఏజెన్సీ వారు తెలిపారు. వంట గ్యాస్ అందించడంలో సంబంధిత ఏజెన్సీ వారు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు తెలుపుతున్నారు. కెట్టెల పొయ్యి మీద వంట చేసి వంట ఏజెన్సీ సిబ్బంది అనారోగ్యానికి గురవుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రభుత్వ సెంటర్లు అయిన అ ంగన్‌వాడీ సెంటర్లు, విద్యార్థి వసతి గృహాలకు సైతం గ్యాస్ సిలెండర్లు సరిగా అందడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు వంట గ్యాస్ అందించాలని స్థానికులు కోరుతున్నారు. పై విషయమై మండల విద్యాధికారి తిమ్మప్పను వివరణ కోరగా రోజురోజుకు పెరుగుతున్న గ్యాస్ ధరల వల్ల ఏజెన్సీ వారు కట్టెల పొయ్యిపైనే వండుతున్నారని వారు తెలిపారు.

ఉన్నత విద్యకు వెళ్లాలంటే కాలి నడక తప్పదు

కాలి నడకన వెళ్తున్న విద్యార్థులు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాల్లోగల జిల్లా పరిషత్ హై స్కూల్ 11, ప్రైమరీ పాఠశాలలు 39 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ఉన్నత విద్య అభ్యసించాలంటే ప్రతి గ్రామం నుంచి ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే కాలీ నడకతో మండే ఎండలు సైతం లెక్క చేయకుండా బండూరు నుంచి ఉద్దేహాళ్, కొనగనహాళ్లి నుంచి ఉద్దేహాల్, కందేపల్లి, తారకాపురం నుంచి గోవిందవాడ, కురువ హళ్లి, సిద్దరాంపురం గ్రామాల నుంచి చంద్రగిరి, ఉప్పరహాళ్ నుంచి శ్రీధరఘట్ట, వన్నల్లి, వసల్లి నుంచి దర్గాహోన్నూరు, గౌనూరు, శ్రీరంగాపురం క్యాంపు నుంచి లింగదహాల్, బొల్లనగుడ్డం నుంచి కల్లుహొళ్ల, అరె సముద్రం నుంచి బొమ్మనహాల్ ఈ గ్రామాల్లోగల హై స్కూల్‌కు వెళ్లాలంటే విద్యార్థులకు కాలి నడక తప్పదని మండే ఎండలో బస్సు సౌకర్యం లేదని, విద్యనభ్యసిచాలంటే తప్పనిసరిగా కాలి నడకతోనే వెళ్లాల్సి ఉంటుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు, ఆటోల సౌకర్యం సైతం అరకొరగా ఉన్నాయని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు స్పందించి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

జాతీయ పశు కృత్రిమ గర్భధారణ కార్యక్రమం

కృత్రిమ గర్భంతో జన్మించిన దూడలు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలో జాతీయ పశు కృత్రిమ గర్భధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పశువైద్య గణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ టివి.సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల రైతులు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమ ఎంతో అవసరమని, అందువల్ల పశువులకు ఉచితంగా అందిస్తున్న గర్భాదారణ చేయడం వల్ల 95 శాతం ఆడ దూడలు, 5 శాతం మగ దూడలు జన్మిస్తాయని పశువుల పెంపకం పూర్తిగా పెరుగుతుందని వారు విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులు వాడాలని వారు తెలిపారు. అనంతరం మండల పశువైద్యాధికారి వెంకట రమణ మాట్లాడుతూ.. రైతులకు వారి పశువుల కోసం క్యాల్సియం, నట్ట నివారణ మందులు, టానిక్‌లు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నట్లు వారు తెలిపారు. 32 లేగ దూడలు, 10 పాడి పశువులకు పరీక్షలు నిర్వహించి రైతులకు బహుమతులు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పశువైద్య సిబ్బంది రాజప్ప, రవి, బసవరాజు, రైతులు పాల్గొన్నారు.

బోయ ఓబుళపతి మృతి.. నివాళులు అర్పించిన ఉన్నం హనుమంతరాయ చౌదరి

నివాళులు అర్పిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : తూర్పు కోడిపల్లి గ్రామానికి చెందిన బోయ ఓబుళపతి (45) గుండె పోటుతో స్వర్గస్తులయ్యారు. ఆయన భౌతిక కాయాన్ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తాను పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు నారాయణ, మాజీ సర్పంచు చిక్కన్న, మాజీ ఎంపిటిసి రామాంజినేయులు, వైస్ సర్పంచు శివానంద, మాజీ డీలర్ మల్లేష్, బోయ ఆంజినేయులు పాల్గొన్నారు.

చాపిరిలో ఐదేళ్ల బాలుడిపై దూసుకెళ్లిన జ్ఞాన భారతి పాఠశాల స్కూల్ బస్సు

మృతి చెందిన బాలుడు

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : కళ్యాణదుర్గంలో జ్ఞానభారతి పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న బాలుడు అదే బస్సులో ప్రయాణించి చాపిరిలో కిందకు దిగి ఇంటికి వెళ్తుండగా ప్రమాద వశాత్తు వెనక చక్రాల కింద పడటంతో డ్రైవర్ గమనించకపోవడంతో ప్రమాదం చాపిరి గ్రామానికి చెందిన మధు, వాణిల ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. బస్సు డ్రైవర్‌ని అదుపులోకి తీసుకుని, పోలీసులకు సమాచారం ఇచ్చారు.

నేడు లేపాక్షి ఆలయాన్ని సందర్శించనున్న భువనేశ్వర్ పీఠాధిపతులు

కమలానందభారతిస్వామీజీ

లేపాక్షి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని శనివారం భువనేశ్వర్ పీఠాధిపతులు కమలానంద భారతిస్వామీజీ సందర్శించనున్నారు. భక్తులు దేవాలయం వద్దకు చేరుకుని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు తెలిపారు.

ఉత్తమ క్యాడెట్‌గా మాస్టర్ ప్రవీణ్‌కుమార్

ఉత్తమ క్యాడెట్‌గా ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో 11వ తరగతి చదువుతున్న మాస్టర్ ప్రవీణ్‌కుమార్ క్యాడెట్ వెల్ఫేర్ సొసైటీ కింద ఉత్తమ క్యాడెట్‌గా ఎంపికైనట్లు జవహర్ నవోదయ ప్రధానాచార్యులు నాగరాజు తెలిపారు. 6(ఎ) బెటాలియన్ ఎన్‌సిసి క్యాడెట్ నిలిచి ఆ బెటాలియన్‌లో ఉత్తమ ఎన్‌సిసి క్యాడెట్‌గా నిలిచారు. 6(ఎ) బెటాలియన్ ఎన్‌సిసి కల్నల్ సందీప్‌ముంద్రా చేతుల మీదుగా 4 వేల రూపాయల చెక్కును అందుకున్నారు. అదేవిధంగా 11వ తరగతి చదువుతున్న వసంత్‌కుమార్ అనే విద్యార్థి ద్వితీయ స్థానంలో నిలిచారు. నవోదయ ఎన్‌సిసి అధికారులు ఆసఫ్‌ఆలీ మస్తాన్ అంబుజాన్లు ఈ విద్యార్థులను అభినందించారు. ఇటువంటి విద్యార్థులు ఎన్‌సిసికి జవహర్ నవోదయ విద్యాలయానికి గర్వకారణమన్నారు. విద్యాలయ ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయంలో చదువుతో పాటు ఎన్‌సిసి క్రీడలు, యోగ తదితర విద్యేతర కార్యక్రమాలు విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కురువ సుకన్య (28) కుటుంబానికి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ శుక్రవారం 25 వేల రూపాయలను మృతురాలి భర్త రమేష్‌కు హిందూపురం కురువ సంఘం వారి ద్వారా మండల కన్వీనర్ జయప్ప, కురువ సంఘం నాయకులు మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, జయరామప్ప, నంజుండప్ప, అన్నప్ప, పాల్గొన్నారు.

గోపిదేవరపల్లిలో హెచ్ఐవిపై అవగాహన

హెచ్ఐవిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండలంలోని గోపిదేవరపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆదేశాల మేరకు చైల్డ్‌ఫండ్ ఇండియా లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఐసిటిసి ద్వారా 56 మందికి హెచ్ఐవి ఉచిత రక్తపరీక్షలు చేయించి హెచ్ఐవిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ రాజగోపాల్, హరి, సబ్ సెంటర్ స్టాఫ్ శర్వాణి, ఆశావర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలుగుదేశంపార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి

నింకంపల్లిలో పర్యటిస్తున్న శ్రీనివాసరావు, తదితరులు

హిందూపురం టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : తెలుగు దేశంపార్టీ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుం దని టిడిపి నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసరావు అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని నింకంపల్లి, బోయపేటలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేకపాలనపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ విధానాలతో ప్రజలు ఏవిధంగా ఇబ్బందులకు గురవుతున్నారో ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం అధికార ం చేపట్టినప్పటి నుండి కల్లిబొల్లి మాటలు తప్పా అభివృద్ధి శూన్యమని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల కాలంలో ఏమి అభివృద్ధి చేశారో వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు మైనార్టీల అభివృద్ధికి నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేశారని వైకాపా ప్రభుత్వం వచ్చాక మైనార్టీలకు సంక్షేమ పథకాలు సైతం దూరమయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో డిఇ రమేష్, బాబా, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజల్లో సంతోషం

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో సంతోషం వ్యక్తమౌతున్నదని, వైఎస్ఆర్‌సిపి సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అమగొండపాళ్యం, రాగానిపల్లి గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు అన్న కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల ఎలా లబ్ధి చేకూరుతుందని అడిగి తెలుసుకున్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. వైసిపి మ్యానిఫెస్టోలో పొందుపరచిన అన్ని పథకాలు 99 శాతం అమలయ్యాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేశారన్నారు. ఏ ఇంటికి పోయినా వారి మాటల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

బిజెపిని సాగనంపుదాం... దేశాన్ని రక్షించుకుందాం...

గోడపత్రికలను విడుదల చేస్తున్న బ్యాళ్ల అంజి తదితరులు

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం నాయకులు బ్యాళ్ళ అంజి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణం లోని కర్ణాటక నాగేపల్లికి వెళ్ళే రహదారిలో ప్రచార భేరి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 9 యేళ్ళ బిజెపి పాలనలో ప్రధాని మోడి కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాడే తప్ప రైతులకు, కార్మికులకు చేసింది ఏమీ లేదన్నారు. కార్పోరేట్ శక్తులకు లక్షల కోట్ల రుణమాఫీ చేస్తున్నాడే తప్ప ఇతర కార్మిక, కర్షక, చిన్న వ్యాపారులు, పేదలకు మొండిచెయ్యి చూపుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించడమేకాక నిరంకుశ పాలన చేస్తూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాడన్నారు. అందుకే ఈ విషయలన్నింటిపై ఈ నెల 14 నుండి 30వ తేది వరకు ప్రచార భేరీ ద్వారా ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుపాలప్ప, పెద్ద తిరుపాల్, సన్నోడు పాల్గొన్నారు.

ఎస్‌టి జాబితాలో ఇతరులను చేర్చితే సహించేది లేదు

-ఎఐబిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానుచక్రే నాయక్

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బంజారాలు

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : ఎస్‌టి జాబితాలో బోయ వాల్మీకి, ఒరియ తదితర కులాలను చేర్చితే సహించేది లేదని ఆల్ ఇండియా బంజార సేవా సంఘం ప్రధాన కార్యదర్శి భాను చక్రే నాయక్ హెచ్చరించారు. శుక్రవారం గణేస్ సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు గిరిజనులు భారీగా ర్యాలీ నిర్వహించారు. రహదారిపై బైఠాయించిప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా చక్రేనాయక్ మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 75 యేళ్ళు దాటుతున్న గిరిజనుల బతుకులు మారలేదన్నారు. రిజర్వేషన్ ఫలాలు అందలేదని, ఇలాంటి పరిస్థితుల్లో వెనుకబడిన గిరిజనులను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం గిరిజనుల బ్రతుకులలో మంటపెట్టేందుకు సిద్ధంగా కావడం అన్యాయమన్నారు. ఇతరులను ఎస్‌టి జాబితాలో చేర్చే ప్రయత్నాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోక పోతే రాబోయే ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక కో ఆర్డినేటర్ రామచంద్ర నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేనాయక్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ కాలేనాయక్, జిల్లా వర్కింగ్ ప్రసిండెంట్ రామానుజులు నాయక్, ఉపాధ్యక్షులు రంగానాయక్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

మలేరియపై అవగాహన కలిగి ఉండాలి

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), ఏప్రిల్ 21, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులపై అవగాహన నిర్వహిస్తున్న దృశం

మలేరియా పట్ల ప్రజలం దరూ అవగాహన కలిగి ఉండాలని డిఐఓ డాక్టర్ డి.కృష్ణయ్య, డాక్టర్ ఫణీంద్రలు పేర్కొన్నారు. శుక్రవారం పట్ట ణంలోని కుమ్మర పేట నందు వారి ఆధ్వర్యంలో మలేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దోమల జీవిత చరిత్ర, అవి ఎలా అభివృద్ధి చెందుతాయో వివరించారు. అదే విధంగా దోమ కుట్టకుండా చేయాలంటేముందుగా దోమ పుట్టకుండా చూడాలన్నారు. ప్రజలు ఆరోగ్యవంతమైనజీవనం సాగించాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత, పౌష్టికాహారం, వ్యాయామం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రతి శుక్రవారం డ్రైడే ప్రైడే పాటించి దోమలు పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరాల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. మలేరియా వ్యాప్తి చేసే దోమ పగటిపూట మాత్రమే కుడుతుందని వీటిని నివారించేందుకు ఇంటి పరిసరాల్లో పగిలిపోయిన బాణలు, రోళ్ళు, కొబ్బరి బొండాలు, టైర్లు, మూత వేయని తొట్టెలు, వీటిలో నిల్వ ఉన్న నీటిలో లార్వ అభివృద్ధి చెందిన మలేరియాకు సంబందించి దోమలు వృద్ధిచెందుతాయనా న్నరు. అదే విధంగా పడదెబ్బ, ధూమపానం తదితర విషయాలపై ఆరోగ్య విద్యా బోధన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, హెల్త్ ఎడ్యుకేటర్‌చంద్రానాయక్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రమణయ్య, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణప్ప, డిసిఎం త్రిలోక్ నాథ్, ఆరోగ్య కార్యకర్త వీర చిన్నమ్మ, ఆశా కార్యకర్త నాగవేణి తదితరలు పాల్గొన్నారు.

ఎస్‌పిని కలసిన వైకాపా మున్సిపల్ కౌన్సిలర్లు

ఎస్‌పిని సత్కరిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు

పుట్టపర్తి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిని శుక్రవారం పుట్టపర్తి వైఎస ఆర్‌సిపి మున్సి పల్ కౌన్సిలర్లు మర్యా దపూర్వకంగా కలిశారు. ఎస్‌పి ఛాంబర్‌లో ఛైర్మన్ తుంగా ఓబుళ పతి, వైస్‌ఛైర్మన్ తిప్పన్న విప్ సాయిగీత, కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నారాయణ రెడ్డి, కడపరాజ తదితరులు ఎస్‌పిని కలసి పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించారు. పుట్టపర్తి ఎంతో ప్రశస్తి కలిగిన ఆధ్యాత్మిక కేంద్రమని, పుట్టపర్తిలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు ఎస్‌పికి విజ్ఞప్తి చేశారు.

ముస్లింలకు చికెన్ పంపిణీ చేసిన డిసిఎంఎస్ చైర్మన్

రంజాన్‌తోఫాను పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిమర్రి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : రంజాన్ పండుగ సందర్భంగా తాడిమర్రిలోని ముస్లిం సోదరులు శుక్రవారం సాయంత్రం చికెన్, గోదుమపిండి తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒక కుటుంబానికి చొప్పున గోదుమపిండి, కెజి చికెన్ అందజేశారు. ఈ సందర్భంగా మసీదులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పండుగ ప్రత్యేకతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోదువుల కుంట శివారెడ్డి, పుల్లానారాయణపల్లి విజయభాస్కర్‌రెడ్డి, మా బాషా, ఇస్మాయిల్, షఫీ, అన్వర్ బాషా, చాంద్ బాషా, ఎంపిటిసి లక్ష్మన్న, మెకానిక్ బాషా, బేల్దారి రామాంజినేయులు, మండల కో ఆప్షన్ మెంబర్ బేల్దారి బాషా, స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.

రంజాన్‌తోఫా పంపిణీ

రంజాన్‌తోఫాను అందిసుత్న్న వైస్ ఎంపిపి భోగే నర్సింహారెడ్డి, సర్పంచు మురళి

కనగానపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని దాదులూరు పంచాయితీ కుర్లపల్లి గ్రామంలోని ముస్లిం సోదరులుకు శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు రంజాన్‌తోఫాను వైస్ ఎంపిపి భోగే నర్సింహారెడ్డి, సర్పంచు మన్నల మురళి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రానైట్ క్వారీలో భగ్గుమన్న కుటుంబ కలహాలు – స్తంభించిన కార్మికలాపాలు

గుడిబండ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొంకల్లుక్రాస్‌లో ఉన్న గ్రానైట్ క్వారీలలో మూడు పూవులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్న గ్రానైట్ క్వారీలు గత కొన్ని రోజులుగా కుటుంబ కలహాల వల్ల ఎక్కడికక్కడే పనులు నిలిచిపోయాయి. తమిళనాడుకు చెందిన క్వారీ గుత్తేదారుడు గాంధీదాస్ కరోనాతో మృతి చెందడంతో ఆయన భార్య మొత్తం గ్రానైట్ క్వారీ వ్యవహారాన్ని తన చేతుల్లో తీసుకొని గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా క్వారీలో కార్య కలాపాలు నిర్వహించారు. కానీ ఇటీవల గాంధీదాస్ తండ్రి మునిస్వామి దంపతులు తన కొడుకు గ్రానైట్ క్వారీలో తమకు వాటా ఉందంటూ తమ వాటా తమకు ఇవ్వాలంటూ కోడలి దృష్టికి తీసుకెళ్లారు. కానీ కోడలు వారిలా వాటా ఇవ్వడానికి నిరాకరించారు. ఈ వ్యవహారం ఎంతకూ తెగకపోవడంతో గ్రానైట్ క్వారీలో నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో క్వారీలో విధులు నిర్వహిస్తున్న శివస్వామి, నాగరాజులతో గొడవపడడంతో గుడిబండ పోలీసులు కేసు నమోదు చేసి తహశీల్దారు నాగభూషణం ముందు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ.. తన పోరాటం కోడలిపైనే కానీ అక్కడ పని చేసే కార్మికులపై కాదని తనకు ప్రాణహాని ఉందని కావున సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకుని నాకు న్యాయం చేయాలని కోరారు.

మండల పరిషత్‌కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పి డిప్యూటీ సీఈఓ

మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న జడ్పి డిప్యూటీ సీఈఓ

గుడిబండ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జడ్పి డిప్యూటీ సీఈఓ అమృతరాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సద్వినయోగం చేసుకుని మండలాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణప్ప, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయండి

-ఛలో విజయవాడ పోస్టర్లు విడుదలలో కాంగ్రెస్ నాయకులు

పోస్టర్లు విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉరవకొండ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : ఈనెల 24వ తేదీన సోమవారం విజయవాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగనున్న జై భారత్ సత్యాగ్రహ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో పార్టీ మండల కన్వీనర్ ఇంద్రావతి ఓబులేసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఛలో విజయవాడ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసగా ఈ సభ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కాపాడి ప్రతిపక్ష పార్టీలకు రాజ్యాంగం ప్రకారం గౌరవం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ వడ్ల ఆంజినేయులు, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగటి చెన్నప్ప, డీసీసీ కార్యదర్శులు సోనియా శీనా, అబ్బాస్, మండల కన్వీనర్ ఇంద్రావతి ఓబులేసు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మురళి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము తదితరులు పాల్గొన్నారు.

బూదగవి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

-కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రత్యేక శిబిరం

03ATP31_03ATP31.qxd 21-04-2023 PM 11:12 Page 1

విధిరాసిన రెండు హృదయాల కథ రాధకు నీవేరా ప్రాణం
- ఈ నెల 24న ప్రారంభం.. మీ జీ తెలుగులో

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. వినోదంతోపాటు ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్‌ను ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరోసారి సరికొత్త సీరియల్‌తో మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతి వృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగు సీరియల్స్‌ని అందిస్తూ అలరిస్తోంది. ఈ వినోదాన్ని రెట్టింపు చేసేం దుకు మరో కథతో మీ ముందుకు రానుంది. రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమ కథాంశంతో రూపొందుతున్న రాధకు నీవేరా ప్రాణం సీరియల్ ఈ నెల 24న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు.. మీ జీ తెలుగులో ప్రారంభం కానున్న రాధకు నీవేరా ప్రాణం తెలుగు ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని పంచబోతోంది. ఓ చిత్రకారిణి, ఓ పోలీసు అధికారి మధ్య సాగే ఈ సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు దగ్గరవ్వబోతోంది. తన అభిరుచిని సానబెడుతూ మంచి కళాకారిణిగా రాణిస్తూ కుటుంబ బాధ్యతలతో సాగిపోతున్న రాధిక జీవితం ప్రమాదం భారినపడి ఏమైపోయింది.? హాయిగా సాగిపోతున్న ఓ పోలీసు అధికారి జీవితంలో సంభవించిన పెనుప్రమాదం అతనిని ఎలా మార్చింది..? మోడువారిన అతని మనసుని ప్రేమ ఎలా కరిగించింది..? ఈ భిన్న ధ్రువాల మధ్య ప్రేమ ఎలా వికసిస్తుంది..? ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే రాధకు నీవేరా ప్రాణం తప్పక చూడాల్సిందే. ఈ సీరియల్స్ నిరుపమ్ పరిటాల, గోమతి ప్రియ జంటగా నటిస్తుండగా, చైత్రారాయ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇక ఈ సీరియల్‌లో పోలీసు అధికారి పాత్రలో టెలివిజన్ సూపర్స్టార్ నిరుపమ్ పరిటాల మరోసారి జీ తెలుగు ప్రేక్షకలను అలరించేందుకు వచ్చేస్తున్నారు. రాధికగా గోమతి ప్రియ నటిస్తుండగా, కార్తిక్ కృష్ణ (కెకె)గా మీ ముందుకు రానున్నారు నిరుపమ్. రాధకు నీవేరాప్రాణం సీరియల్‌లో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది. కథ, కథనం, ఎమోషన్స్, వినోదం, ఇలా అన్ని అంశాలను కలబోసిన కథ ఇది. ఈ సీరియల్‌లో ప్రేక్షకులకు కావలసిన అన్ని రకాల అంశాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుటుందని నమ్ముతున్నాను.

శతాబ్ది ఉత్సవాల ఆహ్వానపత్రిక విడుదల

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో వున్న మొదటి రోడ్డు శ్రీకాశీవిశ్వేశ్వర కోదండ రామాలయం నిర్మించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా భారీ ఎత్తున నిర్వహించబోయే శతాబ్ది ఉత్సవాల ఆహ్వానపత్రికను శుక్రవారం ఆలయం ప్రాంగణంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ 1923వ సంవత్సరంలో హోసూరు రామస్వామి ఆలయాన్ని నిర్మించారని అప్పటి నుండి నిరాటకంగా విశేష పూజలు అందుకుంటూ ఆలయం దినదినాభివృద్ధి జరిగిందన్నారు. ఆలయం నిర్మించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ నెల 23వతేదీ ఆదివారం నుండి 26వతేదీ వరకు విశేష పూజలు ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి పీఠాధిపతులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున హాజరవుతారన్నారు. 24న సోమవారం అహోబిలం పీఠాధిపతి శ్రీరంగనాథయతీంద్ర స్వామికి ప్రాతఃకాల పూజ మూలమూర్తులకు మహాన్యాస పూర్వక ఏకాదశవార రుద్రాభిషేకం వాస్తు మండల ఆరాధన రుద్ర హోమం, గణపతి సహస్ర మోదుగ హోమం, లక్ష్మీనారాయణ హోమం పూర్ణాహుతి మంగళహారతి నిర్వహిస్తారన్నారు. అలాగే 25న మూకబాగిలు పీఠాధిపతి సుజి యనిధి శ్రీపాదులు ఉత్సవాల్లో పాల్గొంటారు. ఉత్సవాల ఆఖరి రోజు 26వతేదీన శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతి విద్యాశంకరభారతి మహాస్వామి పాల్గొని విశేష పూజలు నిర్వహిస్తారని తెలిపారు. కావునా భక్తులు ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు హోసూరు మల్లికార్జున, హోసూరు రామసుబ్రమణ్యం, ఆలయ పూర్వపు ఇఒ నాగేంద్ర రావు, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానపత్రిక విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు

కోర్ట్ రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

స్థానిక కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు సంబరంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏజిఎం సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. చిన్న పిల్లల్లో ఉత్సాహం, ఆసక్తి కలగాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని ఉపాధ్యాయుల, విద్యార్థుల తల్లిదండ్రుల సమిష్టి కృషి ఉంటేనే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని తద్వారా పాఠశాల అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, వారి ఆటపాటలను తల్లిదండ్రులు తమ పిల్లలలో చూసపు కుంటూ మురిసి పోయారు. తమ బాల్యము ఎలాగో గడిచి పోయింది కానీ తమ పిల్లలు చిన్న వయస్సులోనే గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం ద్వారా పట్టాలందుకోవడం చాలా సంతో షభరితం అని ఉప్పొంగి పోయారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, డీన్లు, రిషిబాల, అప్పల నాయుడు, అకాడమీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఏఓ గోపాల్, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీరజ భారతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ కరుణ పాల్గొన్నారు.

పొందిన సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులతో అధ్యాపకులు

ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తే స్కూల్స్ గుర్తింపు రద్దు చేస్తాం
అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి యం.సాయిరామ్ హెచ్చరిక

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు కార్పొరేట్-ప్రైవేట్ జూనియర్ కళాశాలలు, పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఈనెల 19న వార్త దినపత్రికలో కార్పొరేట్-ప్రైవేట్ విద్యా సంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయ్యింది. ఈ కథనానికి ఆర్ఐవోతో పాటు అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి యం.సాయిరామ్ స్పందించి ప్రతికా పత్రికటన విడుదల చేశారు. కొత్త విద్యా సంవత్సరము 2023-24నకు సంబంధించి అడ్మిషన్ ప్రక్రియ ఇంకా మొదలవ్వలేదు. విద్యాశాఖ వారు అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇంకా వెలువరించలేదు. అవి వచ్చిన తరువాత అందుకు అనుగుణంగా అన్ని కార్పొరేట్-ప్రైవేట్ స్కూల్స్ అడ్మిషన్లు చేపట్టాలి. అయితే కొన్ని కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టి అప్పుడే విద్యార్థులను ప్రలోభపెడుతున్నాయని వార్త దినపత్రికలో వచ్చిన వార్తలను ఉద్దేశించి అన్ని స్కూల్స్ యాజమాన్యంకు పత్రికా ముఖంగా హెచ్చరికలు జారీ చేశారు. ఏ ఒక్కరైనా విద్యాశాఖ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినా లేక అందుకు తావిచ్చేలా అడుగులు వేసినా వెంటనే సదరు స్కూల్స్ ఎడ్యుకేషన్ యాక్టు ప్రకారంగా జరిమానా విధించడమే కాకుండా వారి గుర్తింపు రద్దు చేసే విషయాన్ని పై అధికారులకు తెలియజేయడం జరుగుతుంది. కాబట్టి స్కూల్స్ అన్ని నిబంధనలను పాటించాలని, వాటిని ఉల్లంఘించి దండనకు గురి కావద్దన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కూడా తెలియజేయునది ఏమంటే స్కూల్స్ ప్రలోభాలు-ఒత్తిళ్లకు భయపడి హడావుడిగా వారి వారి పిల్లల భవిష్యత్తుని నిర్ణయించవద్దని, పాఠశాలల పునఃప్రారంభం అయిన తర్వాత మాత్రమే వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని డీఈవో తెలిపారు.

శ్రీ చైతన్య ఏటిపి-10 బ్రాంచ్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

స్థానిక రుద్రం పేట బైపాస్‌లోని శ్రీ చైతన్య పాఠశాల ఏటిపి టెన్ బ్రాంచ్‌లో గ్రాడ్యుయేషన్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా జరుపబడినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి అనంతపూర్ జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల ఏజిఎం సుబ్బారెడ్డి యూకెజి నుంచి ఫస్ట్ క్లాస్‌కి వెళ్లే పిల్లలకు గ్రాడ్యుయేషన్‌డే సెలబ్రేషన్స్ సందర్భంగా గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ బహుకరించి ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్క విద్యార్థిచక్కగా చదువుకుని మంచి ఉన్నత స్థితికి ఎదగాలని శ్రీ చైతన్య మేనేజ్మెంట్ ఇలాంటి ప్రోగ్రామ్స్ ఇంకా చాలా డిజైన్ చేస్తుందని విద్యార్థులకు మంచి భవిష్యత్తను ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ.. యూకెజి నుంచి ఒకటో తరగతికి వెళ్లు విద్యార్థుల తల్లిదండ్రులకు వేసవి సెలవులలో ఎలాంటి సూచనలు ఇవ్వాలో తల్లిదండ్రులకి, విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో డీన్ సతీష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సరిత ఏవో విజయ్ కృష్ణ, ఉపాధ్యాయురాలు శైలజ చైతన్య అమరావతి ఝాన్సీ, డ్యాన్స్ మాస్టర్ విష్ణు డ్రాయింగ్ మాస్టర్ మధుకర్ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్న దృశ్యం

సమగ్ర శిక్షలో పని చేసే ఉద్యోగాలకు జీవితాలు వెంటనే చెల్లించాలి
- ఆంధ్రప్రదేశ్ స్టేట్ఎంప్లాయీస్ అసోషియేషన్ అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

సమగ్ర శిక్షలో పిఆర్‌సి, ఎంఐఎస్ కోఆర్డినేటర్, విద్యాశాఖ అధికారుల కార్యాలయాలలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఫిబ్రవరి, మార్చి నెలలో జీతాలు చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నేల్లపల్లి విజయ్ భాస్కర్ తెలిపారు.

ఏప్రిల్ నెల కూడా పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు రెండు నెలల జీతాలు మంజూరు చేయకపోవడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని విమర్శించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు, విద్యాశాఖ అభివృద్ధి కసం, నూతన ప్రభుత్వ ఉత్తర్వులు అమలు కావడం కోసం ఉపాధ్యాయులు, అధికారులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని బాగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. జీతాలు చెల్లించక పోవడం వల్ల ఇంటిబాడుగలు, బ్యాంకు నెలవారీ కంతులు, పిల్లల స్కూల్ ఫీసులు,కనీస అవసరాలు తీరక చాలా ఇబ్బందులకు గురవు తున్నా రన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అలసత్వం వీడి సమగ్ర శిక్షలో పని చేసే ఉద్యోగులందరికీ వెంటనే జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్య శ్రీ సేవలు కొనసాగించాలి
- పెండింగ్ బిల్లులు చెల్లించాలి

అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు అందించిన ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 2వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయకుండా ప్రైవేట్ ఆసుపత్రులను ప్రోత్సహించే పద్ధతుల్లో ఆరోగ్య శ్రీ అమలు అవుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. జిల్లాలో సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో 550 పడకలకు మాత్రమే సరిపడా సిబ్బంది వైద్య పరికరాలు అందుబాటులో ఉండగా వెయ్యి నుంచి 1200 మంది పేషెంట్లు అడ్మిషన్లు ఉంటున్నారు. ఓపి విభాగంలో 1800 నుంచి 2000 మంది పేషంట్లు వస్తున్నారు. వీటి నిర్వహణకు అవసరమైన సిబ్బంది, మందులు, పరికరాలు, నిధులు ఏర్పాటు చేయకుండా సంవత్సరాలుగా నిర్లక్ష్యంగా చేయబడుతుంది. మరోవైపు కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఆరోగ్య శ్రీ కింది ఖర్చు పెడుతున్నారు. ప్రజలను క్రమంగా ప్రైవేట్ ఆసుపత్రులకు మళ్లించి ప్రస్తుతం బిల్లులు చెల్లింపులు చేయడం లేదు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే మే 1 నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిపి వేయాలని ప్రైవేట్ ఆసుపత్రులు ప్రకటించడం ఆందోళన కరమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తే ప్రజల పరిస్థితి దారుణంగా ఉంటుందని తెలిపారు. తక్షణం పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేసి వైద్య సేవలు కొనసాగించాలని జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ కోరారు.

వి.రాంభూపాల్

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ స్థానిక అనంతపురంలోని ఎస్ఎస్ బిఎన్ డిగ్రీ కళాశాల యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరూరు రసూల్ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం హై స్కూల్ దయ్యాలకుంటపల్లి గ్రామంలో ఏడు రోజులప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం 21-4-2023 ఉదయం యోగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛ భారత్‌కార్యక్రమాన్ని వాలెంటీర్స్ నిర్వహించారు. గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం మానవతా రక్తనిధి సంస్థ అధినేత తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి మూఢనమ్మకాలు ఏమీ లేవని వాటిని మహిళలు నమ్మరాదు అన్నారు. రాయలసీమ కరువు ప్రాంతం, కానీ రక్తానికి కరువు లేదన్నారు. యువకులు రక్తదానాన్ని చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వాలెంటీర్స్ సాంబ, అభి, వందన, నికిత, ప్రత్యూష, సుష్మ, జ్ఞానేశ్వర్, కార్తికేయ, అశోక్, బాలు, రమ్య, స్రవంతి, అఖిల, శివ తదితర వాలెంటీర్లు పాల్గొన్నారు.

రూసా నిబంధనలు పటిష్టంగా, పారదర్శకంగా ఉండాలి
- నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

రూసా నిబంధనలు పటిష్టంగా, పారదర్శకంగా రూపొందించబడాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ (ఎన్‌టిఏ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని ప్రకటనలో కోరారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్ట్రేషన్ కాబడి, చెన్నై, తెలంగాణకు చెందబడిన రిజిస్ట్రేషన్‌లు ఆ రాష్ట్రాలకు చెందాయని చెప్పారు. ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చాలా భాగం హైదరాబాద్‌లో రిజిస్ట్రేషన్ కాబడి ఉన్నాయని తెలుపుతూ హైదరాబాదు రిజిస్ట్రేషన్‌లు విభజన అనంతరం అవన్నీ కూడా తెలంగాణకు చెందాయని సోదాహరించారు. ఆ రిజిస్ట్రేషణ్ ఏపీలో కనబడదని విశ్లేషించారు. ఒకే రిజిస్ట్రేషన్‌తో రెండు ప్రాంతాలలో రికగ్నిషన్ పొందడం సాధ్యం కాదని తెలియచెప్పారు. ఈ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ కనబడని సంఘాలకు రికగ్నిషన్, జపాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం తొలగించాలన్నారు. సంఘాల రికగ్నిషన్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వ పునర్వ్యవస్థీకరణ జరగాలని విజ్ఞప్తి చేశారు. ద్వంద సభ్యత్వం పరిగణలోకి తీసుకోరాదని, 25 శాతం సభ్యత్వం కలవాటికి మాత్రమే గుర్తింపు ఇవ్వాలన్నారు. అలా కాని పక్షంలో గుర్తింపుకై ఎన్నికలు నిర్వహించాలన్నారు.

అమిలినేని సురేంద్రబాబు సహకారంతో తారు రోడ్డు

అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో

పెన్నోహోబిళం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం మాడ వీధుల్లో తారు రోడ్డు వేయడానికి యస్ఆర్‌సి ఇన్ ఫ్రా డెవలపర్స్ అధినేత అమిలినేని సురేంద్రబాబు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వారి మేనల్లుడు దేవినేని అవినాష్ ఆలయ అర్చకులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఆలయ మాడ వీధులన్నీ తారు రోడ్డు వేయనున్నారు. ఈ తారు రోడ్డు నిర్మాణం పూర్తి అయితే భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. లక్షలు వెచ్చించి భక్తుల సౌకర్యార్థం తారు రోడ్డు వేయడానికి ముందుకు వచ్చిన అమిలినేని సురేంద్రబాబుకి సేవ పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పెన్నోహోబిలం ఆలయం ప్రాంగణంలో రోడ్డు వేయిస్తున్న అమిలినేని సురేంద్రబాబు

రేపు అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశ పరీక్ష
ఐదో తరగతిలో 1200 సీట్లకు 10,033 దరఖాస్తులు
ఇంటర్‌లో 1120 సీట్లకు 4228 దరఖాస్తులు
ఉమ్మడి అనంతపురం జిల్లా డిసివో ఎన్.బాలాజీ నాయక్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో నడుపబడుతున్న డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల-కళాశాలల్లో ఈనెల 2023-2324 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్ కోసం ఈనెల 23న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా డిసివో బాలాజీ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఐదవ తరగతికి, మధ్యాహ్నం 2 గంటల నుండి 4:30 గంటల వరకు జూనియర్ ఇంటర్మీడియట్ అడ్మిషన్ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్ష కోసం 16 సెంటర్లు (అంబేద్కర్ స్కూల్స్) ఎంపిక చేశామన్నారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారి హాల్ టికెట్స్ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపి తీసుకురావాలన్నారు. బ్లూ లేదా బ్లాక్ పెన్‌తో ఒక గంట ముందు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఐదవ తరగతికి 1200 సీట్లు ఉండగా 10,033 దరఖాస్తులు, ఇంటర్మీడియట్‌లో 1120 సీట్లు ఉండగా 4228 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించి మరింత సమాచారం కోసం 9160412551, 98856 50052, 9959559400 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

డిసివో ఎన్. బాలాజీ నాయక్

మైనార్టీలకు షాదిఖానాను అప్పగించండి
- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మైనార్టీల సంక్షేమం కోసం మసూద్ స్వామి షాదిఖానా 30 లక్షలతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించామని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. అయితే షాదికానా ప్రారంభించే సమయానికి ఎన్నికల కోడ్ రావడంతో తాము ప్రారంభించ లేక పోయామని, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆగమేఘాల మీద 20-7-2019న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి షాదిఖానాను ప్రారంభించారని, ఇప్పటికీ మూడు సంవత్సరాల 9 నెలలు కావస్తున్నా షాదిఖానాను మైనార్టీలకు అప్పగించలేదని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సైతం యువగళం పాదయాత్రలో గార్లదిన్నె మండలంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఇదే విషయాన్ని లేవనెత్తారన్నారు. ఈ షాదిఖానా వల్ల మైనార్టీల వివాహాలకు ఇతర శుభకార్యాలు జరుపుకొనుటకు మసూద్ స్వామి దర్గా ఉరుసు కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని అటువంటి కార్యక్రమాలకు ఇప్పుడు నోచుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మైనార్టీలకు షాదిఖానాను అప్పగించాలన్నారు.

సెల్ఫీతో షాదిఖానాను చూపుతున్న దండు శ్రీనివాసులు

నూతన కలెక్టర్ మేడమ్‌ని కలిసిన ఎస్సీ, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ఎం. గౌతమిని ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పుష్పగుచ్ఛం ఇచిచ శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. జిల్లాలో ఖాళీగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కలెక్టర్ మేడమ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మేడమ్ స్పందిస్తూ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక నాయకులు డా.చెనోళ్ల తిరుపాలు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, నేరమెట్ల ఎల్లన్న ఎస్సీ, ఎస్టీ ఫోరం అధ్యక్షులు, బండారు కుళ్లాయప్ప ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హెచ్ లింగమయ్య, జిల్లా అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి, మరూరు వంశీకృష్ణ, జిల్లా నాయకులు ఎస్సీ, ఎస్టీ ఫోరం, రాళ్లపల్లి చంద్రశేఖర్ ఏపి ఎంఆర్పిఎస్ జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి, మెచ్చిరి జయప్రకాష్, ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్, మండల పకీరప్ప ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకుడు, పి.రామాంజినేయులు, దుర్గేష్, నాగేంద్ర, తరుణ్, తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు క్లినిక్ డే

బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం క్లినిక్ డే నిర్వహించినట్లు వైద్యాధికారి స్వాతిలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు 33 మంది గర్భవతులకు బీపీ,రక్త పరిక్షలు,నిర్వహించి అవసరమైనవారికి స్కానింగ్‌లకు పంపడంతోపాటు ఇతర వైద్యపరిక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.హైరిస్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక ఆరోగ్యవిద్య బోదించామన్నారు.అనంతరం వడదెబ్బ గురించి ప్రత్యేక అవగాహన కల్పించారు. చిప్పల ఈరప్ప వారి భార్య చిప్పల లక్ష్మిదేవి జ్ఞాపకార్థం వారి కుమారుడు చంద్రశేఖర్ గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మోహన్‌రావు,ల్యాబ్ టెక్నిషన్ శ్రీనివాసులు, వైద్య సిబ్బంది చెన్నమ్మ,ఈశ్వరమ్మ,ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2023 కార్యక్రమం వాయిదా

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ న్యూఢిల్లీ జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం.. జిల్లా స్థాయి యువ ఉత్సవ్ 2023 పరిపాలన కారణాల వల్ల కొన్ని రోజులు వాయిదా పడింది. యూత్ అందరికీ చిరస్మరణీయ బహుమతిగా కొత్త యువ

04ATP31_04ATP31.qxd 21-04-2023 PM 11:10 Page 1

వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో

కనగానపల్లి మండలం భానుకోట, రామగిరి మండలం పేరూరు గ్రామాల్లో రెన్యూ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ తాగునీటి సమస్య అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే పేరూరు గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాల సందర్శించారు.

వాటర్‌ప్లాంటును ప్రారంభిస్తున్న దృశ్యం

నీటిని పట్టిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే : శుక్రవారం ఆత్మకూరులో జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ముస్లింల స్మశాన వాటిక కాంపౌండ్ నిర్మాణం కోసం భూమి పూజ, కనకదాసు కళ్యాణ మండపంలో ప్లోరింగ్‌కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుల్లానాయుడు కుటుంబాన్ని పరామర్శించిన గోనుగుంట్ల

ధర్మవరం టౌన్; ఏప్రిల్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని చింతలపల్లికి చెందిన పుల్లానాయుడు కుటుంబాన్ని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ శుక్రవారం పరామర్శించారు. టిడిపిలో చురుకుగా పనిచేసిన పుల్లానాయుడు రెండు రోజుల క్రితం ధర్మవరంలో ద్విచక్రవాహనం నడుపుతూ ఉన్నట్లుండి కిందపడి అక్కడికక్కడే మరణించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న సూర్యనారాయణ చింతలపల్లికి వెళ్ళి పుల్లానాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన సంఘటనపై ఆరా తీసిన గోనుగుంట్ల తీవ్ర ఆవేదనకు గురయ్యారు. పార్టీ కోసం పుల్లానాయుడుచేసిన సేవలు ఎనలేనివని మననం చేసుకున్నారు. సుదీర్ఘంగా పార్టీ అభివృద్ధికి పని చేసిన పుల్లానాయుడు ఇక లేకపోవడం బాధాకరమన్నారు. పుల్లా నా యుడు లేకపోవడం పార్టీకి తీరని లోటని వాపోయారు. తాను ఒక బలమైన నాయకున్ని పోగొట్టుకున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించాలని ఆయన బాదిత కుటుంబ సభ్యులకు బరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పుల్లానాయుడు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గోనుగుంట్ల

లేపాక్షి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

లేపాక్షి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి దేవాలయాన్ని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తిక్‌లు శుక్రవారం సందర్శించారు. వీరికి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసిం హమూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహస్వామి, శ్రీనివాసులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాల యం లోని ఏకశిల గణేషుడు, నాగలింగం విశిష్టత, శిల్పకళా సంప ద, చరిత్ర గురించి తెలుసుకుని ఆశ్చర్యచకితులయ్యారు. రాతిపైన చెక్కిన తెలుగు అక్షరాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. రామాయణ కాలం నాటి చరిత్ర తెలుసుకున్నారు. ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర దేవాలయం నిర్మాణం, కట్టడాలు, సభామండపం, విజయనగర సామ్రాజ్యంలో ఆలయానికి వున్న ప్రాధాన్యత తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గా పాపనాశే శ్వరవీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఎగ్జికూటివ్ ఆఫీసర్ నరసింహమూర్తి ఆలయ అతిథి మర్యాదలతో సత్కరించి మెమొంటోను అందచేశారు. వారి వెంట తహశీల్దార్ బాబు, ఎఎస్ఐ సుబ్బరాంనాయక్, రెవెన్యూ, పోలీ సుసిబ్బంది వున్నారు.

ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

మెమొంటో అందచేస్తున్న ఆలయ ఇఒ

జిల్లా కలెక్టర్ యం.గౌతమిను కలిసిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

-నియోజకవర్గంలోని వివిధ సమస్యలు కలెక్టర్ దృష్టికి

ఉరవకొండ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

జిల్లా నూతన కలెక్టర్ యం. గౌతమిను ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని కలెక్టరేట్‌కు వెళ్లిన ఎమ్మెల్యే కలెక్టర్ యం.గౌతమిను కలిసి కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉరవకొండ నియోజకవర్గంలోని వివిధ సమస్యలను ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించినట్లు సమాచారం.

జిల్లా కలెక్టర్ యం.గౌతమిని కలిసిన ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

డిఐజిని మర్యాద పూర్వకంగా కలిసిన పల్లె రఘునాథరెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డిని శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

డిఐజికి పుష్పగుచ్చం అందజేస్తున్న మాజీ మంత్రి పల్లె

ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

కదిరి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

పట్టణంలోని ఈద్గాలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్తాబవుతున్న ప్రార్థన మైదానాన్ని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్‌తోపాటు ముస్లిం మత పెద్దలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చుకునేందుకు వీలుగా ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది రంజాన్ పండుగ ఎంతో ఆహ్లాదకరంగాను, సుఖ సంతోషాల నడుమ జరుపుకోవాలని ముస్లిం సోదరసోదరీ మనులం దరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా పరిసర ప్రాంతాలన్ని మున్సిపాలిటీ సిబ్బం దిచే శుభ్రం చేసి ప్రార్థనలు నిర్వహించుకునేంఉదకు వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారని, పోలీస్ సిబ్బంది పండుగ రోజున ట్రాఫిక్ మళ్లించే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు సిఐ తమ్మిశెట్టి మధు, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, కౌన్సిలర్లు షబ్బీర్, ఇస్మాయిల్, ఖాసీం, వైసీపీ నాయకులు షాను, బండారు మురళీ, షౌకత్, ఓం ప్రకాష్‌లు పాల్గొన్నారు.

ఈద్గా మైదానం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ముందే చెప్పిన వార్త

- ఆర్జెడి ప్రతాప్‌రెడ్డి బదిలీ - నూతన ఆర్జెడిగా వెంకట కృష్ణా రెడ్డి నియామకం - జీవోను విడుదల చేసిన ప్రిన్సిపాల్ సెక్రెటరీ

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ఎస్‌సిఈఆర్డి డైరెక్టర్ బి.ప్రతాప్‌రెడ్డికి కడప ఆర్జెడిగా బాధ్యతలు తొలగిస్తూ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ శుక్రవారం జీవో నెంబర్ 60ను విడుదల చేశారు. రాష్ట్ర మోడల్ స్కూల్ జాయింట్ సెక్రెటరీగా పని చేస్తున్న వెంకటకృష్ణారెడ్డికి కడప ఆర్జెడి (ఎఫ్ఏసి)గా బాధ్యతలు అప్పగించారు. ఈ బదిలీలకు సంబంధించి వార్త దినపత్రికలో శుక్రవారం కథనం ప్రచురితమైంది. అయితే ఈ బదిలీలకు సంబంధించిన జీవో వెంటనే రావడం వలన విద్యాశాఖ ఉద్యోగులు ఆశ్చర్యా నికి గురవుతున్నారు. నూతన ఆర్జెడి త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

: ప్రిన్సిపాల్ సెక్రెటరీ విడుదల చేసిన జీవో

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ సోదర సోదరీ మనులకు కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి రంజాన్ శుభాకాంక్షలు (ఈద్‌ముబారక్) తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పత్రికా ప్రకటన ను విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పవిత్ర దివ్య ఖురాన్ అవతరి ంచిన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అందరూ నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఎంతో నియ మ నిష్టలతో అల్లాహ్‌ను ఆరాదిస్తున్నా రన్నారు. ఉపవాస దీక్షలతోపాటు ఆయన కూడా నమాజు చేస్తూ ఎంతో భక్తి భావంతో ఆధ్యాత్మిక జీవనాన్ని కొనసాగిస్తారన్నారు. అల్లాహ్ రక్షణ, కరుణ పొందాలన్న లక్ష్యంతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతోపాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారన్నారు. ఈదుల్ ఫితర్ పండుగను అందరికీ సకల శుభాలు, సుఖ సంతోషాలు కలగజేయాలని అల్లాహ్‌ని వేడుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రంజాన్ శుభా కాంలు తెలుపు తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

గ్రీవెన్స్ అర్జీలు సకాలంలో పరిష్కరించండి

-టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:

స్పందన గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఏ ఒక్క అర్జీ కూడా బియాండ్ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సూచించారు. శుక్రవారం పుట్టపర్తి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి స్పందన గ్రీవెన్స్, బియాండ్ ఎస్ఎల్ఎలు, రీఓపెన్ గ్రీవెన్స్‌లు, అధికారుల క్షేత్రస్థాయి పర్యటన, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓలు, భాగ్యరేఖ, రాఘవేంద్ర, తిప్పేనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కార్మికులతో జిఆల్ల కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, నాణ్యతగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. నాణ్యతగా పరిష్కరించడం, అర్జీదారుడు సంతృప్తివ్యక్తం చేయడం రెండూ ప్రధానమేనని ఆయనఅన్నారు. ప్రతి శుక్రవారం జిల్లా, డివిజన్ అధికారులు వారికి కేటాయించిన స్కూల్‌లు, పిహెచ్‌సి, తదితర ప్రాంతాలను సందర్శించి నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులకు గ్రూపుల్లో అధికారులు పంపించిన మెసేజ్‌లకు క్రింది స్థాయి అధికారులు ప్రతిస్పదించాలని, వారిపనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు. ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలను సంబంధి తహశీల్దార్‌లు ఎలాంటి వాయిదాలు లేకుండా సత్వరం అందించాలని, కన్సిస్టమ్స్‌రిథమ్స్ తనిఖీల్లో భాగంగా పాఠశాలల్లో తనిఖీల్లో మరింత పురోగతి తీసుకురావాలని, ఈ విషయమై ఎంపిడిఓలు దృష్టిసారించాలన్నారు. గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురిత ంచిన పనులకు వెంటనే మంజూరు తీసుకొని పనులను గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఘనంగా 16వ నేషనల్ సివిల్ సర్వీస్ డే

ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం నందు 16వ నేషనల్ సివిల్ సర్వీస్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భ ంగా జిల్లా కలెక్టర్ పి.అరు ణ్‌బాబు మాట్లాడుతూ, ప్రభు త్వ ఉద్యోగులను గుర్తించి వారికి స్ఫూర్తిగా నిలిచేందుకే ఈ నేషనల్ సివిల్ సర్వీస్ డేను నిర్వహించడం జరుగు తుందన్నారు. దేశంలో వివిధ పబ్లిక్ సర్వీస్ విభాగాలలో నిమగ్నమైన ఉన్న అధికారులపనిని గుర్తించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21న దీనిని పాటిస్తారన్నారు. పౌర సేవకులు దేశం యొక్క పరిపాలనా మరియు యంత్రాంగాన్ని సమిష్టిగా, పౌరులకు సేవ చేయాలనే అంకితభావంతో నడపాలన్నదే ఈ రోజు ప్రధాన అంశమన్నారు. మనకు తెలిసనట్లుగా సివిల్ సర్వీస్ అనేది దేశ ప్రభుత్వం యొక్క ప్రజా పరిపాలన బాధ్యత వహించే సేవ అని, 16వ నేషనల్ సివిల్ సర్వీస్ డే సందర్భంగా సభ్యులచే జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఆర్‌డిఓ భాగ్యరేఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దాన ధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం

- ఉమ్మడి మధన్ సేవలు అభినందనీయం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ మాసం దాన ధర్మాలకు ప్రతీక అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణ పురం పంచాయితీలో వైసీపీ యువజన విభా గం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయితీ పరిధిలోని ముస్లిం మైనార్టీలకు పెద్ద ఎత్తున రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ముస్లిం సంతోషంగా పండుగజరుపుకోవాలన్న సంకల ్పంతో ఉమ్మడి మధన్‌మో హన్‌రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్‌తోఫాను పంపిణీ చేయడం అభినందనీ యమ న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ప్రభు త్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలను సద్విన యో గం చేసుకోవాలని సూచి ంచారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభా స్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ వక్ఫ్ బోర్డు అధ్యక్షులు కాగజ్‌ఘర్ రిజ్వాన్‌తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

రంజాన్‌తోఫాను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

16వ పౌరసేవల దినోత్సవం వేడుకల్లో కలెక్టర్ ఎం.గౌతమి

- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్ లో నిర్వహించిన 16వ పౌరసేవల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పి కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఎఫ్ఒ సందీప్‌కృపాకర్, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, డిఆర్ఒ గాయత్రి దేవి పాల్గొన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ డే అంటే కేవలం ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లకు సంబంధించింది కాదని, ప్రజలకు సేవ చేసే ప్రతి ఒక్క అధికారి సివిల్ సర్వంటేనని కలెక్టర్ తెలిపారు. అత్యంత నిరుపేదలకు ప్రభుత్వపరంగా అందించాల్సిన సేవలను నిజాయితీతో, నిబద్ధ తతో, మానవత్వంతో అందిం చాల్సి వుందన్నారు. ఇలాంటి సేవలు అందించిన మహనీయులను గుర్తిం చుకోవాల్సిన అవసరం వుందన్నారు. అందుకే సివిల్ సర్వీసెస్ డేను ఏప్రిల్ 21న జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు. ఎంతో మంది అధికారులు, ప్రజలకు సేవలు అందించే క్రమంలో తమ కుటుంబాలను పోగొట్టుకోవడమే కాకుండా ఆశువులు కూడా బాసారన్నారు. వారందరిని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను మారుమూలకు సైతం తీసుకెళ్లేలా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో ఎలాంటి పరిధి వుండదని ప్రణాళికాబద్ధంగా చేసుకుంటూ పోవడమేనన్నారు. ఎప్పుడైతే ప్రజలకు సేవలను చేరువ చేసేందుకు చొరవ చూపుతామో వారు ప్రజల మన్ననలు పొందుతాం ్నారు. స్పందన కార ్యక్రమంలో ప్రజలు అందించే అర్జీల్లో తెలిపే సమస్యల పరిష్కారంపై అధికారులపై ఎంతో నమ్మకం పెట్టుకుని వస్తారన్నారు. ఆ సమస్యల మూలాలకు వెళ్లి పరిష్కరించినప్పుడే వారికి న్యాయం చేయగ లమన్నారు. జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ అధికారులు తాము చేపడుతున్న వృత్తిలో పోటీ తత్వాన్ని అలవర్చుకుని అన్ని అంశాలపై పట్టు సాధించాల్సి వుందన్నారు. అలాగే వృత్తితో పాటు కుటుంబం కూడా చూసు కోవాల్సిన బాధ్యత అధికారులపై వుందని, కుటుంబ సమస్యలు లేకుండా చూసుకుంటే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమన్నారు. అనంతరం వారు పౌరసేవల దినోత్సవం గురించి ప్రసంగించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బిందు సేద్యంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్‌ను శాలువాతో జిల్లా కలెక్టర్ సత్కరి ంచారు. పౌర సేవల దినోత్సవం సందర్భంగా దేశానికి, ప్రజలకు విశిష్ట సేవలు అందించిన అజీజ్‌దువాల్, అశోకెకిమ్‌కా, కిరణ్‌బేడీ, వినోద్‌రాయ్, ఎస్ఆర్ శంకరన్, టిఎన్ శేషన్‌లపై వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్ర మంలో డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

సమానత్వానికి ప్రతీక రంజాన్

- నేడు ఈద్ ఉల్ ఫితర్ - పండుగను ఘనంగా జరుపుకోవాలని మత పెద్దల సూచన

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త

నెలవంక శుక్రవారం దర్శనమివ్వడంతో శనివారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవడానికి ముస్లింలు సిద్ధమయ్యారు. ప్రతి మసీదులోను సామూహిక ప్రార్థనలు చేయాలని మత పెద్దలు సూచించారు. విపరీతమైన వాతావరణ పరిస్థితులు వున్నప్పటికి ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలను చేశారు. భగవంతుని దృష్టిలో పేద, ధనిక వ్యత్యాసం లేదని అందరూ సమానులేనని ఖురాన్ స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల రోజుల పాటు జకాత్ పేరిట దాన ధర్మాలను చేశారు. సమాజంలో సహజంగా రుగ్మతలను పారద్రోలే అద్భుతమైన పర్వదినాన్ని చేసుకునేందుకు అంద ్రూ సన్నద్ధమయ్యారు. ప్రజలు పడుతున్న అన్ని ఇబ్బందులు తొలగిపోయేలా ప్రార్థనలు చేయాలని మత పెద్దలు చెబుతున్నారు. అనంతపురం నగరంలోని డ్రైవర్స్‌కాలనీలో వున్న ఈద్గా మైదానంలో ఉదయం 9 గంటలకు సామూహిక ప్రార్థనలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

నియమాలు జీవితాంతం పాటించాలి – కె.ఎం. షఫీవుల్లా, అనంతపురం

రంజాన్ ఉపవాసాల ద్వారా నేర్చుకున్న అనేక నియమ నిబంధనలు పర్వదినం తరువాతే కాకుండా జీవితాంతం పాటించాలి. ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడం ద్వారానే భగవంతున్ని సులభంగా తెలుసుకోగలం, ఖురాన్ కానీ, ఇస్లాం కానీ ఎప్పుడూ శాంతి సందేశాన్నే అందిస్తాయి. హింస ను పూర్తిగా వ్యతిరేకిస్తుంది. ఖురాన్ లోతుపాతులు తెలియని వారే ఇతర మతాలను ద్వేషిస్తారు. అన్ని మతాలను గౌరవించడం ద్వారా మన మతం యొక్క గొప్పతనాన్ని తెలియచేయాలి. అందరినీ అల్లా సన్మార్గములో నడపా లని ప్రార్థనలు చేద్దాం.

మొక్కుబడి సాంప్రదాయాలొద్దు – మే ఫిల్ అరబిక్ రెస్టారెంట్ యజమాని, ఎన్.షాహుల్, అనంతపురం

ముస్లింలందరూ సాంప్రదాయంగా ఉపవాసదీక్షలు చేయడం అభినందనీయం. బీదవారు పండుగలకు విపరీతంగా ఖర్చు పెట్టాలంటే ఇబ్బందిగా వుంటుంది. వారి కోసమే జకాత్ నిర్ణయించబడింది. పేదల ఆకలిబాధలు ధనవంతులకు తెలియచేయాలనే ఉపవాస దీక్షలను నిర్ణయించారు. భగవంతుని దృష్టిలో అందరూ సమానమనే భావనను రంజాన్ తెలియపరుస్తుంది. ఇవి జీవితాంతం పాటించాలి. మొక్కుబడిగా సాంప్రదాయాలను పాటించకూడదు.

రంజాన్ చిత్రం

కెఎం షఫీవుల్లా

ఎస్ షాహుల్

కొడిమి,ఆలమూరు లే ఆవుట్లు సందర్శించిన కలెక్టర్ ఎమ్.గౌతమి

అనంతపురం రూరల్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా కలెక్టర్ ఎమ్.గౌతమి సోమవారం కొడిమి,ఆలమూరు లే ఆవేట్లను సందర్శించారు. నవరత్నాలు పేదలందరికి ఇళ్లు కార్యక్రమానికి మే నెలలో నిర్వహించనున్న మెగా గృహ ప్రవేశానికి ఆలమూరు లే ఆవుట్‌లో ఆర్సీ లెవెల్‌కు చేరుకున్న 406 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికాలను ఆదేశించారు. పనులు పూర్తి చేయడానికి కూలీలను ఎక్కువగా సమీకరించి అనుకున్న సమయానికి లే అవుట్‌ను సిద్ధం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కొడిమి లే అవుట ్‌లో బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న నిర్మా ణాలను త్వరగా ఆర్సీ లెవెల్‌కు తీసుకురావా లన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హౌసింగ్ పిడి కేశవనాయుడు,ఆర్‌డిఓ మధుసూధన్,తహశీల్దార్ శ్రీధరమూర్తి,హౌసింగ్ డిఈ కృష్ణారావు,ఈఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లే ఆవుట్‌లో పర్యటిస్తున్న కలెక్టర్ ఎమ్.గౌతమి,అధికారులు.

హౌసింగ్ ప్లాన్ పరిశీలిస్తున్న కలెక్టర్.

చిరుధాన్యాల సాగును ప్రోత్సహించండి

-తప్పనిసరిగా వ్యవసాయసలహా మండలి సమావేశాలు న్విహించాలి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:

రైతులు చిరుధాన్యాలను సమృద్ధిగా సాగు చేసేలా ప్రోత్సహిం చాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వ్యవసాయాధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు నిర్వహించిన జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతు భరోసా కేంద్రాలు, మండల, జిల్లా స్థాయిలో ప్రతి నెలా వ్యవసాయ సలహా మండలి సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. రాబోయే సీజన్‌లో రైతులకు మేలు చేసే విధంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాల